

బోధన్ ఇందూర్ హైస్కూల్‌లో డీఈవో దుర్గాప్రసాద్, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ బసవేశ్వరరావు సమక్షంలో బతుకమ్మలను పేర్చుతున్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు



ఆర్మూర్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు

# ఉత్సాహంగా బతుకమ్మ సంబురాలు

- పాఠశాలలు, కళాశాలల్లో..
- వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు

డిచ్‌పల్లి/ నిజామాబాద్ రూరల్/ బోధన్/శక్కర్‌నగర్/ ఆర్మూర్, అక్టోబర్ 13: డిచ్‌పల్లి మండలకేంద్రంలోని తెలంగాణ యూనివర్సిటీలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా ఆడిపాడారు. టీయూ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. విశ్వవ్యాప్తంగా బతుకమ్మ పండుగను మహిళలు నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతిని ఇనుమడింపజేస్తున్నారని అన్నారు. పండుగ నిర్వహణకు అనుమతి ఇచ్చిన టీయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు సీహెచ్.ఆరతి, మహిళా విభాగం అధికారిణి డాక్టర్ భ్రమరాంబిక, కంట్రోలర్ అరుణ, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్, ఈసీ మెంబర్ ఆచార్య రవీందర్‌రెడ్డి, అడ్మిషన్స్ డైరెక్టర్ సంపత్‌కుమార్, సారంగాపూర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిలు, త్రివేణి, లావణ్య, డాక్టర్ నందిని, నీలిమ, సూపరింటెండెంట్ ఉమారాణి, విద్యార్థులు పాల్గొన్నారు. బతుకమ్మను పేర్చే పోటీల్లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థినులు బహుమతి పొందారు.

నగర శివారులోని సారంగాపూర్‌లో ఉన్న టీయూ బీఈడీ కళాశాలలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిలు, విజయలక్ష్మి, సువర్చల, హరిత, నవీన, సుజత్, శోభ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ బసవేశ్వరరావు హాజరయ్యారు. ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిశోర్, లయన్స్ ప్రతినిధులు వై.శ్రీనివాస్, థామసయ్య, రవి, సూరబత్తుని శ్రీనివాస్‌రావు, ఇందూర్ హైస్కూల్ హెచ్‌ఎం రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌చార్జి కె.స్వాతి పాల్గొన్నారు.

బోధన్ పట్టణ శివారులోని ఆచన్‌పల్లి ఇందూర్ బీఈడీ కళాశాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సమీపంలోని పాండు చెరువులో నిమజ్జనం చేశారు. అక్కడే అల్పాహారం ఆరగించారు. ఆర్మూర్ పట్టణంలోని ఆల్ఫోర్స్, విజయ్ ఉన్నత పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కామేశ్వర్‌రావు, విజయ్ పాఠశాల ప్రిన్సిపాల్ కవితా దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణ శివారులోని ఇందూర్ బీఈడీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు




సారంగాపూర్‌లోని బీఈడీ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



టీయూలో బతుకమ్మను ఎత్తుకున్న రిజిస్ట్రార్ యాదగిరి, అధ్యాపకులు, సిబ్బంది



ఆర్మూర్ విజయ్ ఉన్నత పాఠశాలలో..



తెలంగాణ యూనివర్సిటీలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor, Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Chilukala Rajendhar** S/o. Chilukala Rajeshwar, Aged 47 Yrs, Occ:Business, R/o. H.No.1-77, Vannel (B) Village, Balkonda, (M) Nizamabad (Dist) on mortgage of the schedule referred plot Property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

**SCHEDULE PROPERTY**

All that the Open Place of comprised under Sy.No.78/ఇ2/1/2, 77/ఇ1/1/1/1/1/2 admeasuring 1936.00 Sq.Yds (Ac.0.16 gts) situated at Damaracheruvu (V) Ramayampet (M), Medak district, within the limits of Gram Panchayat Damaracheruvu, under the registration sub dist. Ramayampet) Subject matter to the Regd.Sale Deed Doct No.402/2023 Dtd.10.04.2023, Tahsildar & Jt.SRO Ramayampet.

**Bounded as below (As per Regd. Document)** **North:** Saraf Shyam Kumar **South:** Sirigada Raju **East:** Jella Devaiah **West:** Road

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad, Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Mohammed Ibrahim Khan S/o. Mohammed Mahboob Khan, Aged 44 Yrs, Occ:Business, R/o.H.No.4-1-480, Shakkar Nagar X Road, Bodhan town and Mandal,** Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot Property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

That the existing RCC Ground Floor commercial shop bearing Mpl.No.4-2-275/11 (Assessment No.1044200461) and First Floor bearing Mpl.No.4-2-275/22 (Assessment No.1044200489) commercial shop bearing No.11 & 22 and 4-2-275 (old), constructed on Part area of Open place lies in Land bearing Sy No.165/1 situated at Shakkar Nagar X Road, Bodhan, near Dolphin Hotel of Bodhan Tarfa Douthyal Shivar, within the limits of Municipality, Bodhan Town and Mandal, Nizamabad District under under the Jurisdiction of Regn.Sub Dist Bodhan, Dist. Regn.Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No.4829/2021 Dtd.01.05.2021 SRO Bodhan) Admeasuring Plot area 130.00 Sq.fts=14.44 Sq.Yds or 12.07 Sq.Mtrs, RCC Roof Ground Floor 130.00 Sq.fts and First Floor 130.00 Sq.fts.

**Boundaries for G.F. Shop No.11 (4-2-275/11) East:** ShopNo.10 **West:** 5'-0" wide way **North:** 8'-0" Common way **South:** House of Taher Pasha Quadri.

**Boundaries for G.F. Shop No.22 (4-2-275/22) East:** ShopNo.21 **West:** Open to Sky **North:** 8'-0" Common way **South:** House of Taher Pasha Quadri.

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

## రాంపూర్ పాఠశాల ఉపాధ్యాయుడికి ప్రధాని అభినందనలు

డిచ్‌పల్లి, అక్టోబర్ 13 : మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఖత్రీకి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నుంచి అభినందన పత్రం లభించింది. ప్రధాని చేపట్టిన పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో ఇటీవల నిర్వహించారు. శ్రీనివాస్ ఖత్రీ నిర్మాణాత్మక సలహాలను అందించడంతో ప్రధాని కార్యాలయం నుంచి అభినందన పత్రం గురువారం పోస్ట్‌లో అందిందని ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ తెలిపారు. అభినందన పత్రాన్ని శ్రీనివాస్ ఖత్రీకి అందజేసి అభినందించారు.

## 'బంగారు బతుకమ్మ' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 13 : ప్రముఖ రచయిత్రి సౌమ్యశర్మ రచించిన 'బంగారు బతుకమ్మ' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉన్న గీతాభవన్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి అధ్యక్షుడు ఎం.ఎస్ నర్సింహాచారి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ కీలక పాత్ర పోషించిందని అన్నారు. బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పండుగ అని, బతుకమ్మకు వంద సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. మహిళలకు సకల సౌభాగ్యాలను ప్రసాదించే బతుకమ్మ ఆటపాటలతో పాటు ఎన్నో అమూల్యమైన విషయాలను పరిశీలన చేసి రచయిత్రి సౌమ్య చక్కని పుస్తకాన్ని రచించారని కొనియాడారు. తెలంగాణ గాయత్రి ధార్మిక సేవా సంస్థ ఇందూరు సహకారంతో ఎంపిక చేసిన కాలనీలోని మహిళలకు బంగారు బతుకమ్మ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తామని రచయిత్రి సౌమ్య చెప్పారు. అనంతరం రచయిత్రిని సన్మానించారు. కార్యక్రమంలో గీతాభవనం గౌరవ అధ్యక్షుడు నరేందర్ రావు షిండే, కార్యదర్శి మేడిచర్ల ప్రభాకర్‌రావు, కోశాధికారి ఆరెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు యోగా రాంచంద్రం, చంద్రశేఖర్, వెంకటస్వామి, జి.ఎం.శంకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో 'ప్రజావాణి' రద్దు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 13 : ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## నేడు ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవం

**ప్రభుత్వ జనరల్ దవాఖానలో గతేడాది జూన్‌లో పాలియేటివ్ కేర్ సెంటర్ ఏర్పాటు**

ఖలీల్‌వాడి, అక్టోబర్ 13 : ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవాన్ని నేడు జరుపుకోనున్నారు.. పాలియేటివ్ కేర్ అనేది క్యాన్సర్ వంటి తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ ఉన్న రోగుల జీవన ప్రమాణాన్ని మెరుగుపర్చడానికి ఉద్దేశించిన సంరక్షణ. మన దేశంలో పాలియేటివ్ కేర్ అవసరమయ్యే వారు సంవత్సరానికి 6 మిలియన్ల మంది ఉంటారని అంచనా. పాలియేటివ్ కేర్ సెంటర్‌ను నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో 18, జూన్ 2022న ఏర్పాటు చేశారు. ఈ కేర్ సెంటర్‌లో చివరి దశలో ఉన్న క్యాన్సర్ రోగులు ప్రయోజనం పొందుతున్నారు. ఇప్పటివరకు సుమారు 1900 మంది రోగులకు సేవలందించారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, డీఎంహెచ్‌వో సుదర్శనం, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో డాక్టర్ చైతన్య, వైద్య బృందం సేవలందిస్తున్నారు.

## బీడీ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

భీమ్‌గల్, అక్టోబర్ 13:బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీడీ కార్మిక దవాఖాన మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ బీడీ కార్మికుల పిల్లలకు అందించే ప్రీ మెట్రిక్ (1 నుంచి 10వ తరగతి) వరకు ఉపకార వేతనాల కోసం 2023-24 విద్యా సంవత్సరం కోసం ఆన్‌లైన్‌లో www.scholorships.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రీ మెట్రిక్‌కు నవంబర్ 30 వరకు, పోస్ట్ మెట్రిక్‌కు డిసెంబర్ 31 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. వివరాలకు మండల కేంద్రంలోని బీడీ కార్మిక దవాఖానలో, 0120-6619540, 040-29561297లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.